# ఉంటే ఉగాది లేకుంటే శివరాత్రి

— యామినీ సరస్వతి



వలజ వయ్యారాలు చూస్తుంటే కనకానికి ఒళ్ళు మండుకొస్తూ వుంటుంది. కనకం, వలజ ఇద్దరూ ఓ అపార్ట్‌మెంట్‌లో పక్క పక్క పోర్షన్‌లలో వుంటున్నారు. వలజ భర్త సేల్స్ ఎగ్జిక్యూటివ్. అతను పనిచేసే కంపెనీ హెడ్డాఫీసు ఢిల్లీలో వుంది. బ్రాంచీలు కలకత్తా, బొంబే, మద్రాసు, బెంగుళూరు, హైదరాబాద్‌లలో మాత్రమే వున్నాయి. వలజ భర్త పేరు తెలిసినా కనకం, అతన్ని ఎప్పుడూ పేరెట్టి రిఫర్ చేయదు. 'వలజాపతి' అనే అంటుంది తన కోపం అంతా తీరేలా.

కనకానికి వలజపై కోపానికి మరో కారణం వుంది. వలజ ఎమ్మే చేసింది. ఎం.ఫిల్ చేసింది. పి.హెచ్.డి. కూడా చేసింది. యూనివర్శిటీలో లెక్చరర్ ఉద్యోగమూ చేస్తోంది. కనకం కాలేజీ మెట్లెక్కింది. అంతే- ఇంటర్‌తోనే చదువుకి మంగళ హారతి పాడేసింది. కనకం భర్త ఓ లిమిటెడ్ కంపెనీలో స్టెనో కం టైపిస్ట్. 'టైపు చేసి చేసి మా ఆయన వేళ్ళు సన్నబడ్డాయి' అంటుంది కనకం.

కనకానికి వలజపై కోపానికి ఇంకో కారణం కూడా వుంది. వలజ శరీరఛాయ మేలిమి పసిడి. పేరు కనకమైనా కనకం వంటి రంగు శ్యామల వర్ణం. నలుపు అనలేక అందంగా పెట్టిన పేరది. అంతే! ఇద్దరూ మనస్సుల్లో ఎలా వున్నా ఇరుగు పొరుగు కాబట్టి చెలిమిగా వుండక తప్పదు. అంతే కాదు వలజ భర్త స్వరుణ్, కనకం మొగుడు లక్ష్మణ్ ఇద్దరికీ మంచి దోస్తీ. స్వరుణ్ కేంపులకి వెళ్ళని రోజుల్లో ఇద్దరూ ఇంట్లో కలిసి పేకాడ్తారు. కలిసి మందుకొడ్తారు. అప్పుడప్పుడూ నలుగురూ కలిసి పిక్నిక్‌లకీ వెళ్తుంటారు. లోలోపల ఎలా వున్నా కనకం తప్పని సరిగా వలజతో స్నేహమే పాటిస్తుంది - పాటిస్తోంది - పాటిస్తుంది.

ఆ రోజు ఉగాది.

అంగీరస నామ సంవత్సరం ఆరంభమయ్యే రోజు

ఏప్రిల్ 4, 1992 శనివారం.

వలజ వేకువనే లేచింది. భర్తని నిద్దర్లేపి గుడ్ మార్నింగ్ కిస్సిచ్చింది. వలజ తీరే అంత! భర్తకి ఏది కిక్కిస్తుందో అది అందిస్తుంది. సుప్రభాతం పాడి శుభోదయం చెప్పి తెలుగు సంవత్సరాది శుభాకాంక్షలు చెప్పి మంచం దిగింది.

మళ్ళీ మధురోహల్లోకి వెళ్ళిపోయాడు స్వరుణ్.

గీజర్ నీళ్ళతో తలారా స్నానం చేసింది వలజ. నైటీ మీదే కురులు ఆరబెట్టుకుంది డ్రయ్యర్‌తో. ఆపై కంచి పట్టుచీర సింగారించి కురులు ఫేన్ గాలికి ఆరబెట్టుకుంటూ వుంటే కనకం వచ్చింది.

ఇద్దరూ శుభాకాంక్షలు చెప్పుకున్నారు.

"ఏమిటి విశేషం?"

"ఈ రోజు ఉగాది కదా!" అంది వలజ.

"అయితే..."

"ఈ రోజు తెలుగు వాళ్ళకి గొప్ప పండగ. తలంటి తలకు పోసుకోవాలి. కొత్త బట్టలు కట్టుకోవాలి. ఉగాది పచ్చడి తినాలి..."

"ఉగాది పచ్చడంటే...?" అడిగింది కనకం.

నవ్వింది వలజ.

"ఉగాది పచ్చడి అంటే వంకాయ పచ్చడి, చింతకాయ పచ్చడి, గోంగూర పచ్చడి లాగా అన్నంలో టిఫిన్స్‌లో తినే పచ్చడి కాదోయ్ కనకమ్మా!"

కనకానికి కోపం వచ్చింది.

'కనకమ్మా' అనడంలో శ్లేష వుంది. విశ్లేషణ చేస్తే - వలజకు పెళ్ళయిన రెండో సంవత్సరంలోనే కొడుకు, నాలుగో సంవత్సరాంతంలో కూతురు పుట్టుకొచ్చారు. ఆపై వద్దనుకుని ఇద్దరికిద్దరు చాలనుకుని ఫుల్ స్టాప్ పెట్టేసుకున్నారు. ఆ ఇద్దరూ వేరే హాస్టల్లో చదువుకుంటున్నారు. సెలవుల్లోనే వస్తారు.

కానీ కనకానికి ఇంతవరకూ సంతానం లేదు.

'కనకమ్మా' అంటే 'కనకు అమ్మా! ఇంకా ఇలాగే కాలం గడిపెయ్. ఇలాగే వుంటే పరువం గరువం తీరాక కావాలన్నా కనలేవమ్మా" అందోసారి వలజ - డాక్టరేట్ పుచ్చుకున్న తెలివి తేటలతో.

వలజ ఓదార్పుగా "కనవమ్మా! ఈసారైనా ఈ అంగీరసకి లేకపోయినా వచ్చే శ్రీముఖకైనా శ్రీరాముడిలాంటి కొడుకుని కనవమ్మా!!" అంది.

"సర్లే! ముందు ఇది చెప్పు - ఉగాది పచ్చడంటే?"

"ఉగాది పచ్చడంటే అన్ని రుచుల ఆరగింపు. తీపీ, పులుపు, చేదు అన్నీ అన్నమాట. జీవితంలో అన్నీ రుచి చూసినట్టే ఈ ఏడాదంతా ఇవి కలగాపులగంగా కలిసొస్తాయి అనడానికి గుర్తు వేపపూత చేదు, చింతపండు పులుపు, కొత్త బెల్లం తీపీ, మామిడి కాయ వగరు అన్నీ కలిసి తినెయ్యాలి..."

""అందుకా ఈ సింగారం ! కొత్త చీర..."

"మా వారెప్పుడూ ప్రతి పండక్కీ కొత్తచీర తెస్తారుగా"

"మా ఇంట్లో ఎప్పుడూ కొత్త చీర స్టాకుంటుందిగా" మాటకి మాట అంటించింది కనకం.

"ఇంకేం! నువ్వు తలంటుకుని, అన్నయ్యగారికి తలంటి పోసి ఉగాది పచ్చడి చేసి-నువ్వేం

చెయ్యద్దులే వేవిస్తా అదే తినెయ్యండి - కొత్త బట్టలు సింగారించి సింగారాల శృంగారాల బంగారాలు పండించుకోండి! కొత్త ఏడాదికి శ్రీకారం చుట్టే శ్రీముఖికి కొడుకుని కనెయ్యండి''

కనకం నవ్వుతూ తుర్రుమంది.

............

పది గంటలకంతా భర్తనీ తయారుచేసింది వలజ. ఆపై ఇద్దరూ పూజ చేసుకున్నారు. భోజనం చేస్తున్నారు. బొబ్బట్లతో - పాయసంతో - మామిడి కాయ వేసిన ముద్ద పప్పుతో - ములక్కాడల చారుతో - గడ్డ పెరుగుతో!

కథ క్లైమాక్స్‌లో వుండగా ''బుర్లి పెట్టిలోని బూచాడు'' ట్రింగ్ ట్రింగ్ మన్నాడు.

ఢిల్లీ నుంచి ఎస్‌టీడీ ఫోను.

మాట్లాడేదు స్వరుణ్

......--......

కనకం తెలుగింటి ఆడపడుచులా తయారైంది. ముంతంత కొప్పు దిద్దింది. ముచ్చటగా మరువం దవనం మల్లెలు కలిపి కట్టి సిగని సింగారించింది. వెంకటగిరి జరీ చీర సింగారించింది. కాళ్ళకి పారాణి దిద్దింది గజ్జెలు కట్టింది. నుదుట కాసంత బొట్టు ముఖానికి పసుపు రాసిన అందం. చేతుల నిండా మోచేతులు తాకే దాకా గాజులు, నడుముకి బంగారు వడ్డాణం, మెళ్ళో ముత్యాల దండ, నానుతాడు, నల్ల పూసల

## ఆర్టిస్ట్

చేతిలో కుంచెను ధరించి, ఊహలతో ఊపిరి పూదుతూ చిత్రాలను చిత్రకారులు చిత్రిస్తారని మనకు తెలుసు. అయితే కుంచెను చేత్తో పట్టుకోకుండా, కాలితో పట్టుకొని అద్భుతమైన బొమ్మలను ఓ చిత్రకారుడు చిత్రించాడంటే మనం ఎంతైనా ఆశ్చర్యపడతాం గదా! అటువంటి చిత్రకారుడు బెల్జియంలో వున్నాడు. అతని పేరు ఛార్లెస్ ఫెలూ ఎన్నెన్నో వర్ణ చిత్రాలను, అద్భుత కళాఖండాలను తన కాలి వేళ్ళతో కుంచెను ధరించి, ఫెలూ చిత్రించాడు! చిత్రమేమిటంటే అతను చేతుల్తో కన్నా కాళ్ళతోనే ఎం చక్కటి బొమ్మలు గీస్తాడు!

—టి. పద్మకేశవమూర్తి

చెయిన్... బాపూ బొమ్మ, వడ్డాది పాపయ్య చిత్రం, రవివర్మ చిత్రం కలిసి వెలసి నట్టుంది.

వలజ ఎంతో సంబరపడి చప్పున దగ్గరకు తీసుకని అంది'' ''ఎంకిలా వున్నావ్... గోదాదేవిలా వున్నావ్. కిన్నెర సానిలా వున్నావ్... కనకం! కనవమ్మా గుమ్మడి పండులాంటి కొడుకుని''

కనకం సిగ్గుపడింది. ''థాంక్స్!'' అంది. క్షణం ఆగి 'వలజా! పొద్దున్న పూచిన పారిజాతంలా వున్నావ్. ఇప్పుడేంటి వసంతానికి ముందు మోడుగలా వున్నావ్... ఈ జుట్టేమిటి ఇలా వదిలేశావ్. ముఖాన కస్తూరి బొట్టు లేదు. విభూతి రేఖ దిద్దావ్. ముడిచిన పూలేమైనాయి? కట్టిన పట్టుచీర ఏమైంది?' అని అడిగింది.

నవ్వింది వలజ. "ఉంటే ఉగాది. లేకపోతే శివరాత్రి''

''అంటే?'' అర్థం కాక అడిగింది కనకం.

''మా ఆయనకి అర్జంటుగా బెంగుళూరు రమ్మని ఫోనొచ్చింది. ఇద్దరం వెళ్ళాలనుకుంటే టికెట్టు లేదు. ఆయనొక్కరే వెళ్ళారు. దిగాలుగా...''

'అయితే...'

''వెర్రి ముఖమా! ఆయన ఊళ్ళో వుంటే ఉగాది-పెద్ద పండగ అన్నమాట. ఆయన ఊళ్ళో లేకపోతే శివరాత్రి. ఉపవాసం. జాగరణ. దేవుడి పూజ జపం అన్నమాట''

''అయ్యో! ఉగాది ఉట్టినే పోయిందే-''

'అదేం లేదులే! ఈ వారం రోజులూ అంటే ఏమిటి శ్రీరామనవమి దాకా ప్రతిరోజూ పండగే. ప్రతిరాత్రీ వసంత రాత్రి! రామనవ రాత్రులన్నీ మావే. ఈ రోజు [illegible] శ్రీవారు రేపొస్తారు. మాకు రేపే ఉగాది అనుకుంటాం''

కనకం నవ్వింది.

"ఈ వసంతోత్సవాల్లో ఉత్సాహంగా వసంత మిత్రుడైన మన్మథుడికి నీరాజనాలు పట్టండి'' అంది వలజ.

కనకం ముఖంలో కనకాంబరాలు విరిశాయి. □

